## క్లుప్తంగా

### కమిటీ ఎన్నిక



చిట్యాల: మండలంలోని కొత్తపేట గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరునహరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా జాలిగపు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా బాసాని ఏదేలు, కార్యదర్శిగా బోలావెన రవి, కోశాధికారిగా మొగిలి సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిగురు రాజ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల నాయకులు పిట్ట సురేష్, రవీందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గౌడ్, దామెర రాజు, దొడ్డె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ



చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పర్లపెల్లి రాజపోషయ్య, సీఆర్‌పల్లికి చెందిన గూడెపు సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ పరామర్శించి ఓదార్చారు. నాయకులు రవీందర్‌రావు, చిలుముల రమణాచారి, సాద రాజు, వలబోజుల నరేష్, ఎండి. రఫీ, పప్పు శ్రీను, శ్రీకాంత్, మనోహర్, సాగర్, సాంబయ్య, దేవేందర్, సురేష్, రాజేష్, వేముల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కాళేశ్వరం: జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ప్రభుత్వం అందజేయాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ విజయగిరి సమ్మయ్య ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమం ఎంతో కష్టపడ్డారని, తెలంగాణ రావడానికి కృషి చేశారన్నారు. నిత్యం ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు.

### రేపు ముగ్గుల పోటీలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక ముగ్గుల పోటీలను మండల కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాపురమ్య ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం హైస్కూల్ గ్రౌండులో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.5,016, రెండవ బహుమతిగా రూ.2,516లు అందజేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు నిర్వాహకులు మమత, సుధీర్, రాకేష్, ప్రవీణ్‌లను 95503 46584, 81068 63538లకు సంప్రదించాలని తెలిపారు.

### సెల్‌ఫోన్ల అప్పగింత

భూపాలపల్లి అర్బన్: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు స్థానిక సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని జవహర్‌నగర్‌కాలనీకి చెందిన జగదీశ్వర్, మండలంలోని నాగారం గ్రామానికి చెందిన దేవేందర్ సెల్‌ఫోన్లు ఇటీవల పోవడంతో ఫిర్యాదు చేశారు.దీంతో ఫోన్‌లను పోలీసులు రికవరీ చేసి ఆదివారం అందజేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. సెల్‌ఫోన్ పోయిన వెంటనే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# యువత పెడదోవ!

- చెడు అలవాట్లకు బానిస
- కొరవడిన తల్లిదండ్రుల పర్యవేక్షణ

మల్హర్: దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉటుంది. అయితే నేటి యువత స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకోని దాన్ని సాధించేందుకు కొందరు నిరంతరం కృషి చేస్తుంటే... మరి కొందరు ఎలాంటి లక్ష్యం లేకుండా తమ భవితను బందీ చేసుకుంటున్నారు. చెడు స్నేహాలు, వ్యసనాలకు బానిసలవ్వటం వంటి సమస్యలు నేటి యువత భవిష్యత్‌ను నాశనం చేస్తుంది. యువతపై తల్లిదండ్రుల పర్యవేక్షణ కొరవడడంతో చెడు అలవాట్లకు బానిసవుతున్నారు. పిల్లలతో తల్లిదండ్రులు రోజులో కొంత సమయం కేటాయించి వారిని గమనిస్తూ ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

**మద్యానికి బానిస**

యువతకు సిగిరేట్ తాగడం, మద్యం సేవించడం, అనేక చోట్ల పార్టీలు చేసుకోవడం సాధారణంగా



గంజాయి కేసులో పట్టుబడిన యువకులను చూపుతున్న పోలీసులు(ఫైల్)

మారింది. స్నేహితుల బర్త్‌డేలు, న్యూయర్ వేడుకలు, శుభకార్యాల్లో మందు తాగడం సర్వసాధరణమైంది. ఇదే అలవాటుగా మద్యానికి బానిస అవుతున్నారు. ప్రతీ వారం బార్లు, రెస్టారెంట్లు, స్నేహితుల గదుల్లో నిర్వహించే పార్టీలతో ఖర్చు పేరిగి... ఆ కల్చర్ వల్ల కొందరు నేరాల బాట పడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల మండలంలోని గ్రామాలకు చెందిన కొందరు యువకులు గంజాయి అమ్ముతూ పోలీసులకు పట్టుపడి జైలు పాలయ్యారు.

**నియంత్రణ మన చేతుల్లోనే..**

యువత ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోని ముందుకు సాగాలి. కుటుంబ విషయాలు, విధులు ఒత్తిడి కలిగిస్తే ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరిష్కరించుకోవాలి. ప్రతీ రోజు వ్యాయామం చేయటం అలవాటు చేసుకోవాలి. ఇష్టమైన పుస్తకాలు చదువాలి ఫోన్ అధికంగా వాడడం మంచిది కాదు. ఏదైన సాధించగలను అని నమ్మకం కలిగి ఉండాలి.

### సన్మార్గంలో నడవాలి



చెడు వ్యసనాలకు బానిస కాకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకోని యువత సన్మార్గంలో నడవాలి. చెడు స్నేహాలు ఎప్పటికైన హాని కలిగిస్తాయి. గంజాయి, మద్యం, సిగిరేట్ తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దు.

- నరేశ్, కొయ్యూర్ ఎస్సై

# హామీలు నెరవేర్చాలని సైకిల్‌యాత్ర

- స్వాగతం పలికిన మండల ఉద్యమకారులు



యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

కాళేశ్వరం: కుడిచి శ్రీనివాస్‌పటేల్ సైకిల్ యాత్ర మహదేవపూర్ మండల కేంద్రానికి ఆదివారం రావడంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల శాఖ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. శ్రీనివాస్‌పటేల్ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ దేవుళ్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అయ్యప్ప దీక్షలో సైకిల్‌పై కాళేశ్వరం వెళుతూ మహదేవపూర్‌లో కాసేపు ఇక్కడి వారితో మాట్లాడారు. కరీంనగర్ జిల్లా చింతకుంట గ్రామానికి చెందిన కుడిచి శ్రీనివాస్ గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని 14 సంవత్సరాలు సైకిల్‌పై శబరి యాత్ర నిర్వహించారు. కరీంనగర్ నుంచి శబరికి అక్కడి నుంచి కాశీ యాత్రలు నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉద్యమకారుల హామీలు అమలు చేయాలని 41 రోజుల్లో 41 దేవాలయాలు సైకిల్‌యాత్ర నిర్వహిస్తున్నారు. మహదేవపూర్ టఫ్ రాష్ట్ర నాయకులు అయాబోద్దీన్, మండల అధ్యక్షులు సట్ల సత్యనారాయణ, ఉద్యమకారులు అక్రమ్ ఖాన్,ఆన్కారి ప్రభాకర్,జాగృతి మహేష్, కడార్ల రాజబాపు, జాడి గట్టయ్య,ఉద్యమకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్

చిట్యాల: మండలంలోని నాపాక శ్రీ సర్వతోభద్ర లక్ష్మీనరసింహాస్వామి ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేశ్‌గౌడ్ కోరారు. ఆదివారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపాక ఆలయం దక్షణ భారత దేశంలోనే మొదటిదని అన్నారు. ఇలాంటి అలయం చిట్యాల మండలంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అలయం ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే బీజేపీ నాయకురాలు చందుపట్ల



పూజలు నిర్వహిస్తున్న వెంకటేశ్‌గౌడ్

కీర్తిరెడ్డి, కేంద్ర మంత్రివర్యులు కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆలయానికి నిధులు విడుదల చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మైదం శ్రీకాంత్, వల్లాల ప్రవీణ్, గుండ మణికుమార్, చెన్నవేని సంపత్, తోట్ల మహేష్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు

- ఏపీఎం ఇందారపు రవికుమార్

పలిమెల: మండలంలోని మహిళలు ఆర్థికంగా ఎదిగి వారి కుటుంబాల అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ఐకేపీ (సెర్ప్) ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఇంద్రావతి మండల సమాఖ్య ద్వారా 2024 సంవత్సరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఏపీఎం ఇందారపు రవికుమార్ తెలిపారు. 2024లో సమాఖ్య ద్వారా చేపట్టిన పలు పనులను ఆయన ఆదివారం వివరించారు. 68 ఎస్‌హెచ్‌జీలకు రూ.4 కోట్ల రుణాలను బ్యాంకు లింకేజీ ద్వారా లోన్లు ఇప్పించినట్లు తెలిపారు. న్యూఎంటర్‌ప్రైజెస్, లోన్స్ ద్వారా 53 మంది సభ్యులకు రూ.53 లక్షలు వివిధ రకాల జీవనసాయం కల్పించడం జరిగిందని, వాటర్ షెడ్ పథకం ద్వారా 324 యూనిట్స్ రూ.1,62,24,000లతో బర్లు, గొర్లు, మేకలు షెడ్లు, కిరాణం లాంటి అన్ని రకాల జీవనసాయం కల్పించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా 76 మంది రైతుల వద్ద 2573 క్వింటాళ్లు కొనుగోలు చేయడం ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఉపాధి కల్పించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని తెలిపారు. ఎస్‌హెచ్‌జీ మహిళలకు మహిళాశక్తి ద్వారా నాటుకోళ్ల పెంపకం, క్యాంటీన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళా అభివృద్ధి రానున్న రోజుల్లో కూడా మరింత తోడ్పాటు అందించనున్నట్లు తెలిపారు.

# వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి



కాటారం: వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



టేకుమట్ల: వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



రేగొండ: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కాళేశ్వరం: వివేకానంద విగ్రహానికి పూలమాలు వేస్తున్న సీఐ రామచంద్రరావు

వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు నాయకులు అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి , విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యువత స్వామి వివేకానంద ఆశయాల సాధన కోసం పని చేయాలని కోరారు.

- సాక్షి నెట్‌వర్క్

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



మల్హర్: సమావేశంలో పాల్గొన్న అధికారులు



పలిమెల: మాట్లాడుతున్న ఎంపీఓ ప్రకాశ్‌రెడ్డి



కాటారం: మాట్లాడుతున్న ఎంపీడీఓ బాబు

- ఎంపీడీఓ శ్యాంసుందర్

మల్హర్: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఎంపీడీఓ శ్యాంసుందర్, తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ఆదివారం పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు పథకాల అమలుపై లబ్ధిదారుల ఎంపిక చేయటంలో ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీజ, ఎపీఓ హరీశ్ పాల్గొన్నారు.

పలిమెల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాల పై మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ ప్రకాశ్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందితో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 16 నుంచి 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ ఉంటుందని, ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఉపాధిహామీ సిబ్బందికి, రెవెన్యూ సిబ్బందికి ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలపై తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ప్రసాద్, మహదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఉపాధిహామీ ఏపీఓ రమేశ్ పాల్గొన్నారు.

కాటారం: మండలంలోని కాటారం ఎంపీడీఓ కార్యాలయంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ఆదివారం వివిధ శాఖలతో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నాలుగు పథకాల అమలుపై లబ్ధిదారుల ఎంపిక చేయటంలో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ, నాయబ్ తహసీల్దార్ రాంమ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



గాయపడిన మహేశ్

పలిమెల: ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం మండలంలోని పంకెన వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పంకెనకు చెందిన బొచ్చు సమ్మయ్య పొలం వద్దకు వెళ్తుండగా మహదేవ్‌పూర్ మండలం బేగ్లూరుకు చెందిన దండెర మహేశ్ ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో మహేష్ తలకు తీవ్ర గాయాలు కాగా సమ్మయ్య స్వల్ప గాయాలు అయ్యాయి. అపస్మారక స్థితి ఉన్న మహేశ్‌ను మహదేవ్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు తరలించారు. సమ్మయ్యకు భూపాలపల్లిలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

**ఇద్దరికి స్వల్ప గాయాలు**

భూపాలపల్లి రూరల్: బొలేరో వాహనం.. కారు ఢీకొని.. ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన ఆదివారం తెల్లవారుజామున భూపాలపల్లి జాతీయ రహదారి మల్లంపల్లి క్రాస్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ నుంచి కాటారం వైపునకు వెళ్తున్న బొలేరో వాహనం.. మల్లంపల్లి క్రాస్ సమీపంలో లారీని ఓవర్‌టెక్‌చేయబోయి ముందు వెళ్తున్న కారును ఢీకొంది. దీంతో కారులోని ఇద్దరికి స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. వారికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియరాలేదు.

## సన్మానం

వెంకటాపురం(ఎం): బీజేపీ మండల అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన పైడాకుల మల్లేశ్‌ను ఆదివారం మండలంలోని పాలంపేటలో బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు. కారుపోతుల యాదగిరి, పత్తి నాగేశ్వర్‌రావు, కొత్త వీరస్వామి, సురేష్, కుమారస్వామి, శ్రీనివాస్, ధర్మయ్య, రాందాస్, సంతోష్, వినోద్, విక్రాంత్, నాగరాజు, ధరంసింగ్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మల్హర్: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో 2004–05 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కృష్ణమాచారి, మల్క మధుసూదన్, శ్రీనివాస్, ఎంకంబరం, సత్యనారయణలను శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. పూర్వ విద్యార్థులు కేసారపు రవి, కోట మహేష్, పులిగంటి సురేష్, సమ్మయ్య, చింతల సంతోష్, సాగర్, రమాదేవి, శ్రీజ, శ్రీలత, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందజేత



భూపాలపల్లి రూరల్: ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు



టేకుమట్ల: ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి 10వ తరగతి చిన్ననాటిమిత్రులు అండగా నిలిచారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని13వ వార్డు కాసీంపల్లి గ్రామానికి చెందిన పంపు ఆపరేటర్ మోకిడి శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది వచ్చాడు. అప్పటి నుంచి ఇంట్లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకోని అతడితో కలిసి జంగేడు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2002–03 బ్యాచ్ స్నేహితులు రూ.26,500 లను ఆదివారం శ్రీనివాస్‌కు అందజేశారు.

**టేకుమట్లలో..**

టేకుమట్ల: ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు రామ్‌చందర్‌కు ప్రమాదవశాత్తు కాలుకు గాయమైంది. దీంతో బాధితుడిని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సురేశ్, నాయకులు అంబాల అనిల్ కుమార్, మంద తిరుపతి, రేణుకుంట్ల సంపత్, కన్నూరి సారయ్య, అక్కల రాజయ్య, రేణికుంట్ల శంకర్, మచ్చ శ్రీకాంత్, కట్కూరి కుమార్ ఉన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



రాంచంద్రయ్యకు నియామకపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే గండ్ర

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిరూరల్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి మంజూరునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని 119 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.32,65,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు.

**క్యాలెండర్ల ఆవిష్కరణ**

పెరిక కుల సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్, అర్బన్ నాయకులు చుంచు అంజనేయులు, సహదేవ్, భారత శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే చెల్పూర్ కేటీపీపీ బల్కర్స్ అండ్ ఫ్లైయాష్ ట్రాన్స్‌పోర్ట్ ఓనర్స్ సొసైటీ క్యాలెండర్‌తో పాటు, వెలుమ సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.

**నియామక పత్రం అందజేత**


జిల్లా రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్‌గా భూపాలపల్లి మండలం దూదేకులపల్లి గ్రామానికి చెందిన భూపాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరిరాంచంద్రయ్యను నియమించినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాంచంద్రయ్యకు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాలు ఆర్టీఏ అధికారులు, దూదేకుల పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

**బహుమతుల పంపిణీ**

భూపాలపల్లి కారల్ మార్క్స్ కాలనీలో 25వ వార్డు కౌన్సిలర్ సజ్జనపు స్వామి–రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

- ఎస్సై సందీప్ కుమార్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై సందీప్ కుమార్

రేగొండ: క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎస్సై సందీప్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. యువత క్రీడల్లో రాణించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, చెడు వ్యసనాలకు అలువాటు పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ ఐలి శ్రీధర్, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.